# అంపశయ్య మీద...


- ప్రతాప వెంకట సుబ్బారాయుడు

నాకు మెలకువ వచ్చింది. మందుల వాసన నేను హాస్పిటల్‌లో వున్న విషయం గుర్తుచేసింది. అదీ ఇంటెన్సివ్‌కేర్ యూనిట్‌లో. టైమ్ ఎంతైందో తెలియట్లేదు. ఆ రూమ్‌లో రెండు బెడ్లు వున్నాయి. పక్క బెడ్డు ఖాళీగా ఉంది. పాపం ఆ బెడ్‌మీద వున్న వాళ్ళు నవ్వుతూ డిస్చార్జ్ అయి వెళ్ళారో... లేక పైకివెళ్ళారో... ఆ విషయానికి వస్తే అసలు నేను పడుకున్న ఈ బెడ్ మీద ఎంతమంది సంతోషంగా ఇళ్ళ కెళ్ళారో ఎంతమంది స్వర్గస్తులయ్యారో. అలా అనుకోగానే నా గుండె వేగంగా కొట్టుకో సాగింది.

నెమ్మదిగా నన్ను నేను సముదాయించుకుని మనసును మరో వైపు మరల్చుదామని కొద్దిగా తల తిప్పి పక్కకి చూశాను. టేబుల్ మీద ఒక మానిటర్ ఏవో గీతలు చూపిస్తోంది. అలా బ్రహ్మగీసిన రాతలు చూపిస్తే ఎంత బావుంటుంది? ఆ ఆలోచనకి నాకు చిన్నగా నవ్వు వచ్చింది. నా చూపు ఎడమ వైపుకి తిరిగింది స్టాండులకి వేల్లాడుతూ సీసాలు గొట్టాలు.. కొద్ది పక్కగా ఆక్సిజన్ సిలిండర్లు. ఇంకా అక్కడి టేబుల్ మీద రకరకాల మందులు.. పేరు తెలియని పరికరాలు. నేను అక్కడుండడానికి కారణం స్ఫురణకు వచ్చింది.

ఆ రోజు సెలవు. చాలా మందిలా నాకు సెలవు ఆదివారం నాడు కాదు, బుధవారం. పొద్దున లేచి లక్ష్మీ నారాయణ గుడికి వెళ్లి అర్చన చేయించాము నేనూ లక్ష్మి పాప రమణి బాబు రాజేష్. రమణి డిగ్రీ ఫైనల్ ఇయర్లో వుంది. రాజేష్ టెన్త్‌క్లాస్‌లో వున్నాడు. జీవితమంతా కష్టానికి సుఖానికి మధ్యస్థంగా జరిగింది. పిల్ల పెళ్ళి బాధ్యత కొడుకు చదువు పూర్తయిపోతే నాకు కాస్త రిలీఫ్.

కూరలు సరుకులు కొనుక్కుని ఇంటికి బయలుదేరాం. దారిలో గుండెల్లో సన్నటిమంట మొదలైంది. లక్ష్మికి చెబుదామా వద్దా అని ఆలోచిస్తున్నంతలో ఒళ్ళంతా చెమటలు పట్టాయి. అంతే నేను నేలకి జారిపోవడం లక్ష్మి 'అయ్యో' మీకు ఏమైపోతోందండి... అలా కిందపడి పోతున్నారేమిటి? అని కంగారు ఏడుపు మిళిత స్వరంతో దగ్గరికి రావడం లీలగా కనిపించింది. ఆ తర్వాతేం గుర్తు లేదు. మళ్ళీ ఇప్పుడే మెలకువ రావడం. తలుపు స్మూత్‌గా తెరిచి సిస్టర్ లోపలికి వచ్చింది. నేను చిన్నగా నవ్వాను. తను నవ్వీ నవ్వనట్టుగా నవ్వి రెండు టాబ్లెట్లు నా చేత మింగించి మానిటర్ వంక పరీక్షగా చూసి బయటకి వెళ్ళిపోయింది. ఎందుకో వొళ్ళంతా బాగా నొప్పులుగా వుంది. నాకు హార్ట్ ఎటాక్ వచ్చిందేమో? అందుకే ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో వుంచి వుంటారు. నా పరిస్థితి సీరియస్సేమో? అయినా ఇప్పటి కార్పొరేట్ హాస్పిటల్ సంస్కృతికి ప్రతీది సీరియస్సే! డబ్బులు కావాలంటే ఆ మాత్రం హంగూ ఆర్భాటం చెయ్యాలి కదా! నాకు ఇంటెన్సివ్‌కేర్ యూనిట్ గురించి తెలుసు.



అదో నరకం. డాక్టర్లు నర్సులు తప్ప మన వాళ్ళెవరినీ లోపలికి రానివ్వరు. అసలు ఇలా పడుకోవాలంటేనే చిరాగ్గా వుంది. టైమెంతయిందో? చుట్టూ పరికించి చూశాను. ఊహూ ఎక్కడా గడియారం లేదు. ఇంట్లో వుంటే ఈ పాటికి ఏం చేసేవాడినో? లక్ష్మితోటి పిల్లలతోటి మాట్లాడాలనుంది. కాని వాళ్ళు లోపలికి ఎలా వస్తారు? పాపం ఊళ్ళో వుండే అమ్మకి తెలుసో తెలియదో? తెలిస్తే తల్లడిల్లి పోతుంది. నేనంటే పంచప్రాణాలు. నాన్న చనిపోయాక అన్ని బాధలు తానే భరించి నన్నింతటివాణ్ణి చేసింది. అమ్మని చూసి చాలా కాలమయింది. ఎలా వుందో? బాధ్యతల్లో కూరుకుపోయి అమ్మని అసలు పట్టించుకోవడం మానేశాను. అమ్మని చూడడం మాత్రం బాధ్యత కాదా? ఒకరకంగా నిర్లక్ష్యం చేశాను. అయినా నేనంటే ఎంత



ప్రేమనీ, ఊర్నించి ఎవరొస్తున్నా నన్ను కలసి క్షేమ సమాచారాలు తెలుసుకోమంటుంది. రకరకాల తినుబండారాలు ఓపిగ్గా చేసి మాకోసం పిల్లలకోసం పంపిస్తుంది. అమ్మ పిచ్చిగాని ఇక్కడ అవన్నీ దొరకవా? ఇప్పుడు నగరం ఎంతో మారిపోయింది. డబ్బులు పడేస్తే స్వగృహా స్వీట్స్ అండ్ హాట్స్ ఇంట్లోకొచ్చేస్తాయి. అదేమాట ఓసారి అమ్మతో అంటే 'అందులో అమ్మ చేతి రుచి కూడా ఉంటోందట్రా' అని నవ్వింది. అదుండదు. కాని మాకోసం తను ఒళ్ళు హూనం చేసుకోవడం నాకెందుకో నచ్చదు. నేను కోలుకోగానే ఊరెళ్ళి అమ్మని చూడాలి. అమ్మ పెద్దదైపోయింది. ఇంక ఎంతకాలం వుంటుంది? అమ్మని సంతోష పెట్టాలి. అమ్మంటే నాకు చాలా గౌరవం అభిమానం. లక్ష్మి అందరి కోడళ్ళలాంటి కోడలు కాదు సంస్కారం వున్నది. నిజానికి వాళ్ళిద్దరు తల్లీకూతుర్లలా వుంటారు. అది తన అదృష్టం.

**అసుపత్రి ఇంటెన్సివ్ కేర్‌లో బెడ్‌మీద ఒంటరిగా పడి ఉన్న ఓ కుటుంబ యజమాని అంతర్మథనమే ఈ కథ. భవబంధాలు, తను కొందరికి అప్పుగా ఇచ్చిన డబ్బు, పిల్లాడి ఉద్యోగం. తాను పోతే భార్య ఆలనా పాలనా చూసే వారుండరనే ఆవేదనా అంపశయ్యపై ఉన్న అతన్ని అశాంతికి గురి చేసే శాశ్వత నిద్రకు దగ్గర చేస్తుంది.**

లక్ష్మీ నా పూర్వజన్మ సుకృతం కొద్దీ భార్యగా లభించింది. నన్ను ఇంత వరకు నొప్పించలేదు. నాకు ఏం కావాలో మనసులో వుండగానే కనిపెట్టి అన్నీ అమర్చుతుంది. అర్ధాంగి అన్న పదానికి పరిపూర్ణ అర్థం లక్ష్మి. నేన్నొదిలి పుట్టింటికి వెళితే నేనెక్కడ ఇబ్బంది పడతానో అని పుట్టింటికి కూడా వెళ్ళదు ఎప్పుడైనా నేను తీసుకెళ్ళాల్సిందే! పిల్లల్ని కూడా క్రమశిక్షణాయుతంగా పెంచుతోంది. పిల్లలు రత్నమాణిక్యాలుగా అందరి చేత కొనియాడ బడుతున్నారంటే దానికి తనేకారణం. పాపం నా గురించి దిగులుతో ఇంటెన్సివ్ కేర్ యూనిట్ తలుపుకి ఆవల కూర్చునుండుంటుంది. భోజనం చేసిందో లేదో, నాకు కాస్త నలతగా వుంటేనే తినదు. అలాంటిది ఇలా ఇంటెన్సివ్‌కేర్ యూనిట్‌లో వుంటే ఎలా తింటుంది? తన దగ్గరకి వెళ్లి భోజనం చెయ్యమని చెప్పాలనుంది... కానీ ఎలా? అసలు పిల్లలు తిన్నారో లేదో. వాళ్లకి నేనంటే నాకు వాళ్లంటే పంచప్రాణాలు. నన్నొదిలి ఉండడం కష్టమే! ఒకసారి క్యాంప్‌కని ఢిల్లీ వెళితే... పిల్లలు ఎంత బెంగపెట్టుకున్నారో! వాళ్ల మళ్ళీ మామూలు స్థితికి రావడానికి పది రోజులు పట్టింది. ఫ్యామిలీలో అందరి మధ్యా అటాచ్ మెంట్ వుండడం ఒక వరం. డాక్టరు రావడంతో ఆలోచనలకి ఫుల్‌స్టాప్ పడింది. డాక్టరుకి సుమారు యాభై ఏళ్ళుం

# అతి చేస్తున్న లక్ష్మీరాయ్!



హీరోయిన్ లక్ష్మీరాయ్ పేరు దాదాపు అందరూ మరిచిపోయారు. తెలుగులో నాలుగైదు సినిమాలు చేసినా రాని గుర్తింపు ఓ ఐటెంసాంగ్‌తో వచ్చింది. నిజానికి ఈ గుర్తింపును లక్ష్మీరాయ్ చాలా ఎంజాయ్ చేయాలి. కానీ తనకు అలాంటి గుర్తింపు వద్దే వద్దంటోంది లక్ష్మీరాయ్. ఇంతకీ అసలు సంగతేమిటంటే...'బలుపు' సినిమాలో ఆమె చేసిన ఐటెంసాంగ్‌కు మంచి పేరు వచ్చింది. వరుసగా పలువురు దర్శకనిర్మాతలు అలాంటి ఆఫర్లతో ఆమెను కలిస్తే హీరోయిన్‌గా తప్ప ఐటెంగర్ల్‌గా చేయనంటూ వారిని తిప్పిపంపేసింది. అసలే అవకాశాలు లేక ఖాళీగా వుంటూ వచ్చిన వారిని ఇలా తిప్పి పంపేయడం ఏమీ బాగాలేదని ఆమె సన్నిహితులు అంటున్నారు. లక్ష్మీరాయ్ కొద్దిగా అతి చేస్తోందనీ, తను ఏదో గొప్ప హీరోయిన్ అన్న భ్రమలో వుంటోందనీ వారు చెబుతున్నారు. ఈ భ్రమ నుంచి బయటపడి వాస్తవాన్ని గ్రహిస్తే మంచిదని కూడా వారు సలహా ఇస్తున్నారు.హీరోయిన్‌గా ఎటూ అవకాశాలు లేవు కాబట్టి ప్రత్యేక పాటల ద్వారానైనా ఎంతో కొంత వెనకేసుకుంటే మంచిదన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు.

టాయి. నేను మెలకువగా వుండడం చూసి నవ్వుతూ విష్ చేసి 'ఎలా వుందని' అడిగాడు. నేను ఫర్వాలేదన్నట్టుగా తలూపాను. నన్ను జాగ్రత్తగా పరీక్షించి ఆయనతో పాటు వచ్చిన సిస్టరుకి ఏవో జాగ్రత్తలు చెప్పి వెళ్ళిపోయాడు. సిస్టరు నాకు ఇంక ఇంజెక్షను ఇచ్చి వెళ్ళిపోయింది. నాకు మగతగా అనిపిం...చి... నిద్ర...లో.. కి...జారి..పో...యాను.

***

మెలకువ వచ్చింది.

షరా మామూలే! టైము తెలియడం లేదు. ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో ఎప్పుడూ ఒకేలా వుంటోంది. బోర్ కొడుతోంది. నేనెప్పుడూ ఇలా ఒంటరిగా వుండి ఎరగను... వుండలేను.

లక్ష్మిని పిల్లల్ని చూసి చాలా కాలమైనట్టుగా అనిపిస్తోంది. తలంతా దిమ్ముగా వుంది. ఇలా వుండడం యాతనగా వుంది. మా ఇంట్లో సౌకర్య వంతంగా వుండడం నాకిష్టం అందుకే చుట్టాలిళ్ళకి ఎక్కువగా వెళ్ళను... వెళ్ళినా ఒకటి లేదా రెండు రోజులు అంతే! నా మంచం మీద పడుకుంటే ఎంత హాయిగా ఆద మరచి నిద్రపోతానో, మనసంతా ఏదో తెలియని బాధతో నిండిపోయింది. నాకు నచ్చే పరిసరాలు కావు... వ్యక్తులు లేరు... ఇంతకంటే నరకం మరొకటుండదు. నాకేం ప్రాబ్లమో తెలియదు.... ఇలా ఎంత కాలం వుండాలో తెలియదు. ఛ... ఏమిటిది? బ్రతుకు దుర్భర మనిపిస్తోంది. చుట్టాలకి తెలిసే వుంటుంది. ఆఫీసువాళ్ళకి తెలిసిందో లేదో తెలిస్తే చాలా బాధపడతారు. తను అందరితో కలిసి మెలిసి వుంటాడు మేనేజ్‌మెంట్‌కుగాని సాటి ఉద్యోగులకి కాని తనంటే అభిమానం గౌరవం. అసలు నన్ను చూడడానికి వాళ్ళని లోపలికి పంపివుంటారా? విజిటింగ్ అవర్సులో పంపే వుంటారు. నేను మత్తులో వుండి వుంటాను.


సిస్టర్ వచ్చి బిపి చెక్ చేసింది. ''సిస్టర్ నా పరిస్థితి ఎలా వుంది? అసలు నాకేమైంది?'' లో గొంతుకతో అడిగాను.

మాట్లాడవద్దన్నట్టుగా ముక్కుమీద వేలేసుకుని నిశ్శబ్దంగా గదిలో నుంచి నిష్క్రమించింది. నాకు అగమ్యగోచరంగా వుంది. నా పరిస్థితి ఇలా వుందేమిటి? నా కుటుంబంతో ఎంత ఆనందంగా వుండేవాడిని? ఉన్నట్టుండి ఈ విషాదయోగమేమిటి?


నాది క్రిటికల్ ప్రాబ్లం కాదుకదా? నిజంగా ఏ గుండెపోటో మరో పేరు తెలియని మహమ్మారో నన్ను చుట్టుకోలేదు కదా! ఒకవేళ నేను చని పో...తే! ఆ ఆలోచన రాగానే గుండె కొట్టుకోవడం వేగవంతమైంది. ముఖాన చెమట్లు పట్టాయి. అసలు మరణం అంటే ఏమిటి? చనిపోతే ఏ పేరు తెలియని చోటికెళతాము? అక్కడ ఎవరుంటారు? మనవాళ్ళని మమతానుబంధాలని వదిలి హటాత్తుగా వెళ్లడమెలా? నేను చనిపోతే ఇంకేమైనా వుందా! నేను కొంతమందికి డబ్బు అప్పుగా ఇచ్చాను. వాళ్ళిచ్చే వడ్డీ తక్కువైనా ఏదో వేన్నీళ్ళకు చన్నీళ్ళుగా ఉపయోగపడతాయనుకున్నాను కాని వాళ్ళు ఇవ్వకపోతే ఇన్నాళ్ళు సంపాదించింది పరుల పాలవుతుంది. నేనుంటే అది వేరు, కాని ఖచ్చితంగా నేను పోవడమన్నది వాళ్ళకి ఒక అవకాశమే! దానిని ఉపయోగించుకోవడానికే చూస్తారు... నీతి నిజాయితీ అనేవి అనడానికి వినడానికి బాగానే వుంటాయి. వాస్తవంలోకి వచ్చేసరికి ఎవరు మంచో ఎవరు చెడో తెలియడం చాలా చాలాకష్టం. ఇంకా షేర్లలో మ్యూచువల్ ఫండ్లలో బాండ్లలో పెట్టుబడులు పెట్టాను. అవన్నీ నాకు తప్ప ఎవరికీ తెలియదు. లక్ష్మికి అస్సలు లోకం పోకడ తెలియదు. పిల్లలు చిన్నవాళ్ళు. ముఖ్యంగా పాపకి పెళ్ళిచేసి అత్తారింటికి పంపితే కొంత బాధ్యత తీరుతుంది. బాబుకి ఓ ఉద్యోగమొస్తే లక్ష్మి బాధ్యత తీసుకుంటాడు. లేకపోతే కుటుంబం మొత్తం అల్లకల్లోలమవుతుంది. భగవంతుడా! అలా కాకూడదు. నేను కోలుకోవాలి.... చాలా త్వరగా కోలుకోవాలి. సాధారణ జీవితంలోకి మళ్ళీ ప్రవేశించాలి. జీవితం విలువ ఇప్పుడు మరీ తెలుస్తోంది. మనిషిగా జీవించడంలోని ఆనందాన్ని క్షణం కూడా మిస్సవకుండా పొందాలనిపిస్తోంది. డబ్బు ప్రాధాన్యతని తగ్గించి మానవత్వపు విలువని గుర్తించి తృప్తిగా జీవించాలి.

ఎందుకో గుండెల్లో సన్నగా నొప్పి మొదలైంది... అది నెమ్మదిగా అన్ని వైపులకి పాకుతోంది. నాకెందుకో పరిస్థితి విషమించుతోందనిపిస్తోంది. డాక్టరు వస్తే బాగుణ్ను. 'డాక్టర్' అరిచాననుకున్నాను. కాని గొంతు దాటలేదు. ఇంతలో సిస్టర్ వచ్చి నన్ను చూసి నా పరిస్థితి డాక్టరుకు వివరించడానికి వేగంగా బయటికి పరిగెత్తింది. కొన్ని క్షణాల్లో మందీ మార్బలంతో డాక్టర్లు లోపలికొచ్చారు. నేను నొప్పి భరించే స్థితిలో లేను. డాక్టర్లు నా గుండెల మీద గుద్దుతూ నా ప్రాణాలు నన్నొదిలి వెళ్ళకుండా చేయడానికి శ్రమిస్తున్నారు. నాకు మాసివ్ హార్ట్ ఎటాక్ అట. వాళ్ళ మాటల్లో తెలిసింది. చివరి క్షణాల్లో వున్నాను అదీ వాళ్ళే చిన్నగా గుస గుసగా అనుకుంటుంటే వినిపించింది. ఈ తెల్ల దుస్తుల్లో వున్న గుంపు కొద్దిగా జరిగి లక్ష్మి పిల్లలు కనిపిస్తే బాగుణ్ను. దేవుడా నాకు తెలుసు నువ్వు నన్ను తీసుకుపోతావని కాని నా ఆఖరిక కోరిక తీర్చాల్సిందే! నా వాళ్ళు నాకు కనిపించాలి... ఒక్క... సారి... కని... పిం...చాలి. దేవుడు నా మొర విన్నాడు! ఎవరో లక్ష్మిని పిల్లల్ని తీసుకొచ్చి దూరంగా నిలబెట్టారు. మసగ్గా కనిపించారు. నొప్పి నిలువెల్లా దహించేస్తోంది. అయినా వాళ్ళని చూశానన్న తృప్తి. వాళ్ళు నన్నలా చూసి తట్టుకోలేక పోతున్నారు. గిలగిల్లాడి పోతున్నారు. నాకెన్నో చెప్పాలనుంది. చివరిసారిగా వాళ్ళతో కొద్ది సేపు గడపాలనుంది. కొద్దిసేపు అంతే. అ అవకాశం ఇచ్చేదెవరు? ఇచ్చినా సద్వినియోగం చేసుకునే స్థితిలో లేను. దురదృష్టవంతుణ్ణి. ఏ జన్మలో ఏం పాపం చేశానో ఇప్పుడీ నరకం. మనిషికి మరణం అనివార్యం నిజమే కాని బంధాల్ని ఏర్పరచి చటుక్కున విడదీయటం మాత్రం అన్యాయం. నొప్పి... భరించడం... నా వల్ల కావడం లేదు. చుట్టూ వున్న వాళ్ళు మసకబారిపోతున్నారు... నా శరీరం తేలికైపోతున్న భావన... కళ్ళ రెప్పలు మూసుకుపోతున్నాయి.. మూ..సు..కుపోతు...న్నా...యి... శాశ్వతంగా.

సెల్: 98490 36088




### ఇంగ్లీషు



**డాక్టర్:** రాము...ఏదీ నోరు చూపించు....అ... అ...ఁ...అను...

**తల్లి:** మా అబ్బాయికి తెలుగు అక్షరాలు రావండి. వాడు ఇంగ్లీషు మీడియం!